క్లుప్తంగా

'కళాసీ షెడ్డు తొలగించవద్దు'

మందస: పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా కళాసీల షెడ్డును తొలగించవద్దని హమాలీలు కోరారు. ఈ మేరకు ప్రజా ప్రతినిధులు, అధికారులకు బుధవారం వినతి పత్రం అందజేశారు. గత 60 ఏళ్లుగా బస్టాండ్ సెంటర్‌లో షెడ్డును ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఉపాధికి ఆధారంగా ఉన్న షెడ్డుకు ప్రత్యామ్నాయం చూపించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎం.ధర్మారావు, పి.దేవేంద్ర, అప్పలస్వామి, కృష్ణారావు, వల్లభరావు, వెంకటేశ్ పాల్గొన్నారు.

'గిరిజన భవనం నిర్మించాలి'

మందస: మండల కేంద్రమైన మందసలో గిరిజన భవనం నిర్మించాలని ఆదివాసీ వికాస పరిషత్ నాయకులు కోరారు. భవనం నిర్మాణానికి చదును చేసిన స్థలాన్ని బుధవారం పరిశీలించారు. గిరిజన భవనం నిర్మాణంలో మూడు సంవత్సరాలుగా ఎటువంటి పురోగతి లేదన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సవర జగన్, విజయ్, దండాసి, నారాయణరావు, కుమారస్వామి, అప్పారావు పాల్గొన్నారు.

పశు విజ్ఞాన బడితో మేలు

కోటబొమ్మాళి: ప్రభుత్వం తీసుకొచ్చిన పశు విజ్ఞాన బడితో పాడి రైతులకు ఎంతో మేలు జరుగుతోందని పశు సంవర్ధక శాఖ జిల్లా సంచాలకుడు ఎం.కిషోర్ అన్నారు. మండలంలోని రేగులపాడు ఆర్‌బీకేలో పాడి రైతులతో పశు విజ్ఞాన బడి కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీలు గురించి వివరించారు. కార్యక్రమంలో టెక్కలి వెటర్నరీ డీడీ జయరాజ్, కోటబొమ్మాళి వెటర్నరీ ఏడీ మంద లోకనాథం, కురుడు, నిమ్మాడ, తిలారు పశు వైద్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

వజ్రపుకొత్తూరు: నందిగాం మండలం జల్లపల్లి గ్రామానికి చెందిన ఇప్పిలి భవానీ కిడ్నీ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతోంది. దీంతో ఆమెకు పూండికి చెందిన యువతరం సేవా సమితి సభ్యులు రూ.12 వేల ఆర్థిక సాయాన్ని ఆ గ్రామానికి బుధవారం వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు చింత మురళీ, కర్ని నారాయణ, కె.లింగరాజు, గాడి అఖిల్, కె.నిహాల్, వంశీ, దున్న జగ్గారావు, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బొత్స నియామకంపై హర్షం

కంచిలి: మంత్రి బొత్స సత్యనారాయణను శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్తగా పార్టీ అధిష్టా నం నియమించడంపై ఇచ్ఛాపురం మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లా) బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో పార్టీ మరింత గా విస్తరించి, 2024లో జరిగే సాధారణ ఎన్నిక ల్లో అన్ని నియోజకవర్గాల్లో విజయ బావుటా ఎగురవేస్తుందన్నారు.

కాలువ పనులకు శంకుస్థాపన

కవిటి: కె.కొత్తూరు పులకలవీధి లో గడపగడపకు నిధులు రూ.3లక్షల వ్యయంతో మురికి నీరు వెళ్లేందుకు కాలువ నిర్మాణ పనులకు సర్పంచ్ పూడి లక్ష్మణరావు బుధవారం శంకుస్థాపన చేశారు. కవిటి-2 సచివాలయం పరిధిలో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. లో ఈవో జి.వీరభద్రస్వామి, దేవాడ దుర్యోధన పాల్గొన్నారు.

'వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చు'

ఇచ్ఛాపురం: ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు పాఠశాల సముదాయాలు(స్కూల్ కాంప్లెక్స్‌లు) ఎంతగానో దోహదపడతాయని మండల విద్యాశాఖాధికారి కె.అప్పారావు అన్నారు. మున్సిపాలిటీ, మండలం పరిధిలో రెండు రోజులుగా పాఠశాలల సముదాయాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థులకు వివరణాత్మకమైన బోధన చేయడం వల్ల మేలు జరుగుతుందన్నారు.

'స్టాక్ పాయింట్లు క్లియర్ చేయండి'

కాశీబుగ్గ: జంట పట్టణాల్లో వ్యాపార కూడళ్లు, ప్రధానమైన రోడ్లలో ఉన్నటువంటి చెత్త వేసే స్టాక్ పాయింట్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్ స్పష్టం చేశారు. బుధవారం కేటీ రోడ్డులో ఉన్నటువంటి చెక్ పాయింట్లను పరిశీలించి మాట్లాడారు. దుకాణాలు తెరిచేలోపే క్లియర్ చేయాలని సూచించారు. ఏ ఒక్కరూ వ్యర్థాలను ఆరుబయట వేయొద్దని, మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్‌లో వేయాలని కోరారు.

ఉపాధి లక్ష్యాలు అధిగమించాలి

కవిటి: మండలంలో ఉపాధి హామీ పథకం లక్ష్యాలను అధిగమించాలని ఏపీడీ కె.అమ్మినాయుడు సూచించారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మండలంలో పంచాయతీల వారీగా పనుల పురోగతిపై ఆరా తీశారు. సమావేశంలో ఎంపీడీవో పి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌సీపురంలో వైద్య శిబిరం

కంచిలి: మండలంలోని ఎస్.ఆర్.సి.పురం గ్రామంలో జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ డొక్కరి తులసి చేతులమీదుగా ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో బలరాం తదితరులు పాల్గొన్నారు.

భళారే.. చిత్రం..!





మఠం సరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్ కళావేదిక మీద బొమ్మలు గీస్తున్న చిత్రకారుడు త్రినాథ్, వినాయకుని విగ్రహం



స్వామీ వివేకానందుని విగ్రహం

- ఆంధ్రా-ఒడిశా సరిహద్దుకు చెందిన చిత్రకారుని ప్రతిభ
- కుంచెతో అద్భుత కళాఖండాలు
- విగ్రహాల తయారీలో దిట్ట


కంచిలి: ప్రతిభ ఉన్నా వెలుగులోకి రాని కళాకారులు ఎందరో. సత్తా ఉన్నా అవకాశాలు దొరక్క మారుమూల గ్రామాలకే పరిమితమయ్యేవారు ఇంకెందరో. ఆ కోవలోకే చెందుతాడు ఆంధ్రా-ఒడిశా సరిహద్దులోని జయంతిపురం గ్రామానికి చెందిన కారంగి త్రినాథ్. ఆయన చిత్రకళలతో పాటు విగ్రహాల తయారీ చేపడుతూ అందరి మన్ననలు అందుకుంటున్నాడు. చిన్నప్పటి నుంచి ఇచ్ఛాపురం మండలం అరకభద్ర గ్రామంలో తన తాతగారు ఇంటి వద్ద ఉంటూ ఆంధ్రా ప్రాంతంలోనే చదువుకున్నాడు. చదువు తర్వాత చిత్రకళపై ఉన్న ఆసక్తితో ఆ మార్గం వైపు పయనించి ఉపాధి పొందుతున్నాడు. ముఖ్యంగా నాడు-నేడు పథకం కింద పాఠశాలల అభివృద్ధి పనుల్లో చేపట్టే పెయింటింగ్ పనిని చేస్తూ తనకిష్టమైన చిత్రకళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాడు.

ఫైన్‌ఆర్ట్స్‌లో డిగ్రీ చేస్తూ..

ఇదిలా ఉండగా మరోవైపు అంబేడ్కర్ యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్(బిఎఫ్ఏ) కోర్సును కూడా చేస్తున్నాడు. చిత్రకారుడు త్రినాథ్‌లో ఉన్న ప్రతిభను గుర్తించిన మఠం సరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.శివప్రసాద్ అంబేడ్కర్ యూనివర్సిటీలో ఈ కోర్సులో చేర్పించారు.

లిరిక్స్ రాస్తూ..

త్రినాథ్‌కు చిత్రకళతో పాటు పాటల లిరిక్స్‌ను కూడా రాసే అలవాటు ఉంది. ఇప్పటికే సొంతంగా పలు లిరిక్స్ రాసి, పాడుతూ వాటి వీడియోలను యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తుంటాడు. సినీ గేయ రచయితలకు తను రాసిన లిరిక్స్‌ను పంపిస్తున్నాడు.



పాఠశాల గోడపై గీసిన చిత్రం

ప్రోత్సహిస్తే వృద్ధిలోకి వస్తా



చిత్రకళపై ఉన్న మక్కువతో ఈ రంగంపై ఆసక్తి పెంచుకున్నాను. ఏదైనా సాధించాలనే పట్టుదలతో వచ్చిన ప్రతీ అవకాశాన్ని విడిచిపెట్టకుండా ఎంతదూరమైనా వెళ్తా అక్కడ పనిలో చేరి, నాకు తెలిసిన చిత్రకళను ప్రదర్శిస్తున్నాను. ప్రభుత్వపరంగా ప్రోత్సహిస్తే మరింత వృద్ధిలోకి వస్తాను. ఈ రంగంలో ప్రభుత్వపరంగా ఏమైనా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే చిత్తశుద్ధితో పనిచేసి, నా ప్రతిభను నిరూపించుకుంటాను.

– కారంగి త్రినాథ్, చిత్రకారుడు

పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులు

టెక్కలి: మండలంలోని న్యాయ సేవాధికార సంస్థలో పారా లీగల్ వాలంటీర్ల నియమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు, ఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యులు, ఫిజీషియన్స్, న్యాయ సంబంధిత విద్యార్థులు, రాజకీయేతర సభ్యులు, సేవా దృక్పథం కలిగిన ప్రభుత్వ ఇతర సంఘం సభ్యులు, మైత్రీ సంఘాల సభ్యులు, స్వయం సహాయక సభ్యులు దరఖాస్తులు చేసుకోవచ్చునని సూచించారు. పదో తరగతి, మెట్రిక్యులేషన్ అర్హత కలిగిన టెక్కలి, నందిగాం, మెళియాపుట్టి, మండలాల పరిధిలో స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు, విద్యా సంబంధిత పత్రాలతో ఈనెల 31లోగా టెక్కలి కోర్టు సముదాయాన్ని సంప్రదించాలన్నారు. పారా లీగల్ వాలంటీర్లుగా నియమితులైన అభ్యర్థులు స్వచ్ఛందగా సేవలు అందజేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం



మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

మందస: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని బాలిగాంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాలయాలు ప్రజలకు కల్పతరువుల్లా మారాయన్నారు. వివిధ సంక్షేమ పథకాలతో పాటు సర్టిఫికెట్లు, ఇతర పనులు ప్రజల వద్దకే వచ్చాయన్నారు. సచివాలయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మందస మండలంలో దాదాపుగా అన్ని సచివాలయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. నిరంతరం ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ ఎంపీపీ కొర్నాని ఆదినారాయణ, సర్పంచ్ తలగాన చంద్రశేఖర్, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, పంచాయతీ అధ్యక్షుడు గున్న నారాయణరావు, గున్న మురళీ, మోహనరావు, మార్పు గోపికృష్ణ, దుబ్బ కృష్ణారావు, కొర్రాయి గున్నయ్య, గున్న సద్గుణరావు, ప్రకాశరావు, సచివాలయం కన్వీనర్ గున్న తిరుపతిరావు, సీనియర్ నాయకుడు గున్న వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత



నియామకపత్రాలు అందజేస్తున్న దువ్వాడ వాణి

టెక్కలి: సంతబొమ్మాళి మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల్లో కొత్తగా నియామకమై న పలువురు గ్రామ వలంటీర్లకు టెక్కలిలో నియామక పత్రాలను వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వలంటీర్లు బాధ్యతగా విధుల నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే లా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పథ కాలు అందజేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

మోసకారి చంద్రబాబును నమ్మొద్దు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- పల్లిసారథిలో గడప గడపకూ మన ప్రభుత్వం



వజ్రపుకొత్తూరు రూరల్: మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రజలను మోసం చేయడంలో సిద్ధహస్తుడైన చంద్రబాబును నమ్మవద్దని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కోరారు. మండలంలోని పల్లిసారథిలో ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, సర్పంచ్ పోతనపల్లి కుసుమల ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ హయాంలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని తెలియజేశారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు జన్మభూమి కమిటీల ద్వారా రాష్ట సంపదను దోచుకున్నారని విమర్శించారు. వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి సేవా దృక్పథంతో సంక్షేమ పథకాలు అందిస్తుంటే చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు కలిసి వలంటీర్లపై నీచమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. అలాంటి నాయకులను రానున్న ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఉద్దానాన్ని పట్టి పీడిస్తున్న కిడ్నీ భూతాన్ని రూపుమాపడానికి రూ.700 కోట్లతో ఇంటింటికీ తాగునీరు, అలాగే రూ.50 కోట్లుతో పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల ఆస్పత్రి నిర్మించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. ఈ రెండు ప్రాజెక్టులను ప్రారంభించడానికి ఆగస్టులో పలాస రానున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, పార్టీ మండల అధ్యక్షుడు పి.గురయ్యనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, నర్తు లక్ష్మీనారాయణ, పోతనపల్లి ధర్మారావు, హేమంత్, ఈశ్వరరావు, సచివాలయ కన్వీనర్ వడ్డి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- సోంపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట సచివాలయం-1 పరిధిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. సమస్యల పరిష్కారానికి గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతోందని, అర్హులకు సంక్షేమ పథకాలు అందకపోతే సచివాలయ సిబ్బందికి ఫిర్యాదు చేస్తే, వెంటనే సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్ రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉప సర్పంచ్ ఎం.వెంకటరమణ, సుంకిడి సర్పంచ్ ఎస్.భాస్కరరావు, ఎంపీటీసీ ధర్మారావు, పార్టీ నాయకుడు నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

మందస: ఐసీడీఎస్ మందస ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారి కె.వసుంధరాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. హరిపురం-4వ సెంటర్‌కు అంగన్‌వాడీ హెల్పర్(ఎస్సీ), పట్టులోగాంలో అంగన్‌వాడీ హెల్పర్(ఎస్టీ) పోస్టులకు అర్హులైన అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఆగస్టు 3వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు మందస ఐసీడీఎస్ ప్రా జెక్టులో స్వీకరిస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయాన్ని సంప్రదించాలనిసూచించారు.

కోటబొమ్మాళి: మండలంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ పీవో హైమావతి తెలిపారు. కోటబొమ్మాళి 5వ అంగన్‌వాడీ కేంద్రం (ఓసీ), 6వ అంగన్‌వాడీ (బీసీ-బీ), రెడ్డిక వీధి అంగన్‌వాడీ (ఎస్టీ)తో పాటు దంత పంచాయతీ దాసరిపేట(ఓసీ) అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హులంతా ఆగస్టు 3వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కోటబొమ్మాళి ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

ఇచ్ఛాపురం రూరల్/కవిటి: స్థానిక రూరల్ అంగన్‌వాడీ సెక్టార్ పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని రూరల్ సీడీపీవో పి.నాగరాణి కోరారు. కవిటి మండలం బసవకొత్తూరు అంగన్‌వాడీ కార్యకర్త ఓసీ(ఈడబ్ల్యూఎస్), మాణిక్యపురం-3 కేంద్రానికి సంబంధించి సహాయకురాలు(ఓసీ), మున్సిపాలిటీ కార్జివీధి కేంద్రానికి సహాయకురాలు(బీసీ-సీ) పోస్టులు రోస్టర్ విధానంలో భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఆగస్టు 3వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా తమ కార్యాలయానికి దరఖాస్తులు అందజేయాలని కోరారు.

కంచిలి/కంచిలి: సోంపేట ఐసీడీఎస్ కార్యాలయం పరిధిలో కంచిలి, సోంపేట మండలాల్లో ఖాళీగా ఉన్నటువంటి అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారి సీహెచ్ ఇందిర తెలిపా రు. కంచిలి మండలంలోని బొగాబెణి పంచాయతీ పరిధి జెన్నాగాయి కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త (ఎస్టీ), జె.భైరిపురం గ్రామంలో ఆయా (బీసీ-సీ), ఎక్కల పంచాయతీ పరిధి అర్జునాపురం గ్రామంలో ఆయా(ఎస్టీ), సోంపేట మండలం పలాసపురం-2లో అంగన్‌వాడీ కార్యకర్త(ఎస్సీ), గొల్లగండి పంచాయతీ పరిధి సీహెచ్ గొల్లగండిలో ఆయా(ఎస్సీ) పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 3వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా సోంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. నూతన కార్యాలయాన్ని సోంపేటలోని బిరుసువాడలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో ఏర్పాటు చేయడం జరిగిందని, గమనించాలని సూచించారు.

పారదర్శకంగా సర్వే నిర్వహించాలి



ఇచ్ఛాపురం రూరల్: కేదారిపురంలో సర్వే విధానాన్ని పరిశీలిస్తున్న ఈఆర్‌వో సుమబాల

ఇచ్ఛాపురం రూరల్: బూత్ స్థాయి అధికారులు ఓటర్ల జాబితాపై ఇంటింటా సర్వే నిర్వహించినప్పుడు రాజకీయ, గ్రామ, వార్డు వలంటీర్ల ప్రమేయం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎం.సుమబాల అన్నారు. మండలంలోని కేదారిపురం, ముచ్చింద్రతో పాటు మున్సిపాలిటీలో బీఎల్‌వోలు చేస్తున్న సర్వేను బుధవారం పరిశీలించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సర్వే ఈనెల 21 నుంచి ప్రారంభమైందని, నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల వివరాలు తనిఖీ చేస్తారని పేర్కొన్నారు. కొత్త ఓటర్ల నమోదు, లేని ఓటర్ల పేర్లు తొలిగించడంతో పాటు అడ్రస్, డోర్ నంబరు తదితర వివరాలను కూడా ఓటర్ల జాబితాలో సరిచేస్తారని తెలిపారు. అనంతరం ఆమె రాజకీయ పార్టీల నాయకులను కలిసి సర్వేకు తమ వంతు సహకరించాలని కోరారు. ఆమెతోపాటు ఎన్నికల ఉప తహసీల్దార్ శ్రీహరి పాల్గొన్నారు.

'బూత్ లెవల్ ఏజెంట్లు హాజరవ్వాలి'



కృపారాణి

టెక్కలి: ప్రస్తుతం చేపడుతున్న ఇంటింటా ఓటర్ల సర్వేకు వైఎస్సార్‌సీపీ తరఫున బూత్ లెవల్ ఏజెంట్లు ఖచ్చితంగా హాజరవ్వాలని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సర్వేకు సంబంధించి వైఎస్సార్‌సీపీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఓటర్లకు సంబంధించి ఫొటో మార్పు, ఇంటి నంబర్ మార్పు, పేర్లలో సవరణలు, తొలగింపులు, కొత్త ఓటర్లను చేర్పడం తదితర అంశాలపై ఓటర్లకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

ఘనంగా కార్గిల్ విజయ దివస్

ఇచ్ఛాపురం: పట్టణంలో కార్గిల్ దివస్‌ను బుధవారం ఘనంగా నిర్వహించారు. యూ కాంప్లెక్స్ ఆవరణలో మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద కార్గిల్ యు ద్ధంలో అమరులైన వీర జవాన్లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమం సంఘం అధ్యక్షుడు కె.రామకృష్ణరెడ్డి, ఎల్ఆర్ రెడ్డి, బీఎల్ నారాయణ, డి. విశ్వనాథంరెడ్డి, యు.శంకర్‌రావు, బీటీ రెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కవిటి: విశ్రాంత సైనికుడు జయకృష్ణతో ఉపాధ్యాయ సిబ్బంది

కవిటి: దేశ సరిహద్దులోని కార్గిల్ సెక్టార్‌లో జరిగిన పోరులో ప్రాణాలను సైతం లెక్కచేయక అసమాన పోరాట ప్రతిభ కనబరిచిన విశ్రాంత సైనికుడు బి.జయకృష్ణ సేవలు ఉత్తమమైనవని వక్తలు అన్నారు. బుధవారం కార్గిల్ విజయ దివస్ లో భాగంగా కవిటి ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా సేవలందిస్తున్న ఆయనను హెచ్ఎం బి.మల్లేశ్వరరావుతో పాటు సిబ్బంది ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ప్రగడపుట్టుగకు చెందిన మాజీ సైనికుడు బదకల ప్రసాద్‌ను కవిటి కల్యాణి పాఠశాలలో సత్కరించారు.



ఇచ్ఛాపురం: సెల్యూట్ చేస్తున్న మాజీ సైనికులు

కాశీబుగ్గ: కార్గిల్ విజయ దివస్‌ను పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ నాయకులు నిర్వహించారు. దీనిలో భాగంగా భారత వీర సైనికుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు లక్కోజు ధర్మారావు, ఇప్పిలి వెంకట్రావు, హనుమంతు మల్లేశ్వరరావు, పోలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా 'జగనన్న సురక్ష'

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందుబాటులోకి తీసుకొచ్చారని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లోని పలు సచివాలయాల పరిధిలో బుధవారం నిర్వహించారు. 11 రకాల సేవలను ఉచితంగా ప్రజలకు అందజేస్తున్నామన్నారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మందస: హరిపురంలో ధ్రువపత్రాలతో లబ్ధిదారులు



కోటబొమ్మాళి: తర్లిపేటలో ధ్రువపత్రాలు అందజేస్తున్న దువ్వాడ వాణి



వజ్రపుకొత్తూరు రూరల్: కౌలు రైతు కార్డులు అందిస్తున్న నాయకులు, అధికారులు



వజ్రపుకొత్తూరు: పెద్దబొడ్డపాడులో ధ్రువపత్రాలు అందిస్తున్న అధికారులు



మందస: సరియాపల్లిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com